AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
సంపుటి : 15 సంచిక : 243
శనివారం 5, జూలై 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

9493408587
AKNR'S Technologies
Software Training with Placement
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure





## కాంగ్రెస్‌తోనే
# దేశ రక్షణ

- విదేశాలు చుట్టేస్తర్ మణిపూర్‌కు వెళ్లరు
- 11 ఏళ్లలో తెలంగాణకు మోడీ ఏమి చేయాలే
- అబద్ధాలు వల్లించడంలో మోడీ సిద్ధహస్తుడు
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పకుంటున్నారని ఎద్దేవా చేశారు.



# రోశయ్య సేవలు మరువలేనివి

- హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం
- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే

వివరాలు 2లో..





## రైతు సంక్షేమంపై
# చర్చకు రెడీ

- ఢిల్లీలో ఉండే మోడి...గల్లీలో ఉండే కేడీ అయినా చర్చకు సిద్ధం
- కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సిఎం రేవంత్

ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు.

వార్త 2లో





# యశోద ఆస్పత్రిలో కేసీఆర్‌కు చికిత్స

### కేసీఆర్‌ను పరామర్శించిన కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆయన కూతురు కవిత పరామర్శించారు. స్వల్ప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు కవిత శుక్రవారం వచ్చారు. కవిత ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో ఆమె మాట్లాడారు. గురువారం సాయంత్రం కేసీఆర్ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహాతో ఆస్పత్రిలో చేరారు. అనంతరం వైద్య బృందం ఆయనకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. సోడియం స్థాయిలు తగ్గినట్టు గుర్తించారు.

## గ్రూప్‌లు
# కట్టొద్దు

- మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి
- పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు
- కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక
- మంత్రుల సమన్వయ లోపంపై సిఎం అసహనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వాడీవేడీగా చర్చ

వివరాలు 2లో..



## రోశయ్య సేవలు మరువలేనివి

హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## గ్రూప్‌లు కట్టొద్దు

మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి

పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు

కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక

మంత్రుల సమన్వయ లోపంపై సిఎం అసహనం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ


టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వాడీవేడీగా చర్చ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:పార్టీలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కొత్తపాత తేడా వద్దని.. త్వరలో అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక ఎన్నికలపై గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమైంది. తొలుత పాశమైలారం ఘటనపై నేతలు సంతాపం తెలిపారు. అనంతరం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన అంశాలపై బయట ఎలాంటి విమర్శలు చేయొద్దని.. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమన్వయం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై సీరియస్ అయ్యారు. నలుగు రైదుగురు గ్రూపులు కడితే భయపడతారు అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను రాహుల్ గాంధీ.. నేను పట్టించుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా మంత్రులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ కొత్త, పాత నేతల మధ్య సమన్వయం లేదన్నారు. కొత్తగా వచ్చినవారు పాతవారితో కలిసి వెళ్తే పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశర చేశారు. ఇన్‌చార్జీ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే



భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీ-పీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీ-పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, కీఓ, పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు వరించాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌తోనే దేశ రక్షణ

విదేశాలు చుట్టేస్తర్

మణిపూర్‌కు వెళ్లరు

11 ఏళ్లలో తెలంగాణకు

మోడీ ఏమి చేయాలే

అబద్ధాలు

వల్లించడంలో మోడీ

సిద్ధహస్తుడు

కాంగ్రెస్ జాతీయ

అధ్యక్షుడు ఖర్గే





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ÷ూజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

# రైతు సంక్షేమంపై చర్చకు రెడీ

ఢిల్లీలో ఉండే మోడీ...గల్లీలో ఉండే కెడీ

అయినా చర్చకు సిద్ధం

కేవలం 9 రోజుల్లో 9 వేల

కోట్లు రైతుల ఖాతాల్లో జమ

ఏడాదిలో 60వేల ప్రభుత్వ

ఉద్యోగాలను భర్తీ చేశాం

ఇచ్చిన హామీలను అమలు

చేస్తున్న ఘనత తమదే

ఎల్బీ స్టేడియం సామాజిక

సదస్సులో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :


ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని



చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వని కళాశాలలు



2022- నుండి విద్యార్థులకు అందని ఉపకార వేతనాలు,ఫీజు రీ ఎంబర్స్మెంట్





## సమస్య పై క్షేత్ర స్థాయిలో స్పందన లేని విద్యార్థి సంఘాలు,ప్రతిపక్షాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత బారాస ప్రభుత్వం నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఇవ్వడం పూర్తిగా మర్చిపోయింది. విద్యా సంవత్సరం పూర్తయిన ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవడంతో విద్యార్థులకు పై చదువుల కొరకై ఆయా కళాశాలలు సర్టిఫికెట్లు వేయడం లేదు ప్రభుత్వం మాకు ఫీజులు చెల్లించలేదు కాబట్టి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని తేల్చి చెబుతున్నారు. 2022 నుంచి 2025 వరకు కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల చెల్లించని కారణంగా కళాశాలలు పెట్టే ఇబ్బందులకు గురవుతున్న చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు. కనీసం ఆయా కళాశాలతో మాట్లాడే స్థితిలో లేని విద్యాశాఖ అధికారులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాలలకు వెళ్లి సర్టిఫికెట్లు అడుగుతే ఎవరికి చెబుతారో చెప్పుకోండి ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తాము అని తేల్చి చెబుతున్నారు. కళాశాల చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లు ఇప్పించేందుకు ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ విద్యార్థి సంఘాలు గాని ప్రయత్నాలు సాగించడం లేదు విద్యార్థి సంఘాలు ప్రైవేట్ పాఠశాలలతో విద్యాశాఖ అధికారుల సమన్వయం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లుగా కళాశాల విద్యార్థులుభావిస్తున్నారు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి విద్యార్థి సంఘాలు ఇతరత్రా సమస్యల మీద వారి బాణీ వినిపిస్తున్నప్పటికీ 2022 నుంచి నేటి వరకు ఫీజు రియంబర్స్మెంట్ గాని స్కాలర్షిప్ల గాని ఇవ్వనటువంటి రాష్ట్ర ప్రభుత్వం మీద క్రియాశీలక పోరాటాలు చేయడం లేదు దీని కారణంగా కళాశాల విద్యార్థులకు పై చదువులకు వెళ్లేందుకు గడ్డు పరిస్థితి ఏర్పడ్డాయి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాశాల చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

# దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా యంత్రాంగం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్వర్గీయ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులు, సంఘ నాయకులు, తదితరులు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిబిసిడిఓ పుష్పాలత, కలెక్టరేట్ ఏ.ఓ విశ్వ ప్రసాద్, ఇతర అధికారులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# చూచిరాత కాపీలు పెన్సిల్లు బలపాలు పంపిణీ.

## పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట పూర్ణచంద్రారెడ్డి



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

రిటైర్డ్ పెన్షనర్ల సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు జీలకర్ర రామస్వామి వారి ఆర్థిక సహకారంతో, దాసారము ప్రాథమిక పాఠశాలలో ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి నేరేడుచర్ల చేతులమీదుగా ప్రింటెడ్ సూచిరాత కాపీలు, పెన్సిల్లు,బల్పాలు, 3 500 రూపాయల విలువగల వస్తువులను పంపిణీ చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ , ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి పెన్షనర్స్ సభ్యులు, బండి బుద్ధారెడ్డి,మరియు ఉప్పుల లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు రంగారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టుల

**-డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలి**

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని నిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడినీ పిలుపునిస్తే పోలీసులచే అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు.శాంతియుతంగా జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి.రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిని పిలుపునిస్తే పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయం ముట్టడికి విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతలతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ప్రజాపాలన తీసుకొస్తామని చెప్పి నిర్బంధాల పాలన చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

పాలకీడు మండలం లో శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసారు. ప్రజా పాలన తీసుకొస్తామని చెప్పి,నిర్బంధాల పాలన చేస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా ,నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు అని,నిరుద్యోగుల జేఏసీ విద్యార్థుల పిలుపు మేరకు నిరుద్యోగులకు మద్దతు గా హైదరాబాద్ వెళ్తున్నాము అని తెలుసుకొని, పాలకవీడు పోలీసులు శుక్రవారం ఉదయం సుమారు ఐదు గంటలకు పోలీస్ వాళ్ళు మా ఇండ్లలోకి వచ్చి, ముందస్తు అరెస్టులు చేసి,పోలీస్ స్టేషన్లో ఉంచడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చి, నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని, గద్దెనెక్కిన తర్వాత ఇప్పటివరకు కనీసం నిరుద్యోగుల సమస్యలను కూడా వినకుండా నిర్లక్ష్యం చేయడం చాలా దుర్మార్గం. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో హరి, హనుమంతు, మరియదాసు, శేఖర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

## సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రోపెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారన్నారు.వారికి సీపీ అభినందనలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్ ,ప్రభాకర్‌రావు ,బోనాల కిషన్, వరంగల్ ఏ.ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టం సిబ్బంది పాల్గోన్నారు.



# వరంగల్ సీపీ కార్యాలయములో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ముఖ్య అతిధి హాజరయి రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రోశయ్యకు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, సురేష్ కుమార్ శ్రీనివాస్ తో పాటు పరిపాలన విభాగం ఏ. ఓ, ఏసీపీలు, ఆర్. ఐ, ఇన్స్ స్పెక్టర్లు, పరిపాలన సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



# తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య.

**బీసీ హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి.**



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని హాజరైన ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... నాటి నిజం ఖుషి వైఖరికి నిరసనగా గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాలను సమీకరించి దొరలు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నేలకొరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన బాటలో నడిచి వేలాదిమంది పోరు బాటలో అమరులయ్యారని వారి కోలాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం విముక్తి కాబడి భారతదేశంలో విలీనం అయ్యిందని, ఆయన పోరాటం అజరాబరవలి భూమి ఆకాశ ఉన్నంత వరకు ప్రజల హృదయాలలో దొడ్డి కొమరయ్య జీవించే ఉంటాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికే భరత్, ఇంజమూరు వెంకన్న,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమళ్ళనవీన్,ఇంజమూరు వెంకన్న, ఎర్ర మాద శేఖర్, మచ్చా సందీప్, ఎస్.కె సాహెబ్, నిగిడాలశేఖర్, బొమ్మఉపేందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

అక్రమాలకు తావులేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నామని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి మాట్లాడారు ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో పేదలను పట్టించుకోలేదన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్,రామస్వామి, ఎర్ర రాంబాబు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పరిశ్రమల్లో కలవరం

## సంపాదకీయం...

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు.

దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది



తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

## గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.తమ పాఠశాలకు డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి రావడం తమకు సంతోషంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు.ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటి వరకు తనకు 115 వేదికల మీద సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పున్న యాదగిరి వలిశెట్టి నాగరాజు విద్యార్థిని విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు క్రియాశీల నాయకులతో జరిగే సమ్మేళన కార్యక్రమానికి తిరుమలగిరి మండలం నుండి మండల శాఖ, గ్రామ శాఖ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ఇన్చార్జి మల్లికార్జున కార్గే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొనే ఈ సమావేశానికి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు సంకేపల్లి కొండల్ రెడ్డి, నాయకులు పతేపురం సుధాకర్ , నాయి కృష్ణ , మైనార్టీ సెల్ నాయకులు ఎండి ఆఫీజ్, మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, అబ్బాస్, ధరావత్ రామోజీ , రాము గౌడ్, గజ్జి లింగయ్య యాదవ్, ఎల్లంల నాగరాజు,భాస్కర్ నాయక్, బిచ్చు నాయక్, సైదా నాయక్, బాలకృష్ణ, రాజశేఖర్, నాగేందర్ నాయకులు తదితరులు తరలి వెళ్లారు.



## దొడ్డి కొమురయ్య త్యాగం వృధా కానీయం



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

దొడ్డి కొమురయ్య త్యాగం వృధా కానివ్వమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కొమురయ్య మరణం వేలాదిమంది గ్రామస్తులనే కాదు నిజాం సమస్త సంస్థానంలోని ప్రజలను ఒక తాటిపై తీసుకొచ్చి తెలంగాణ సాయుధ పోరాటానికి ఊ తమిచ్చిందని అన్నారు. చిరుప్రాయంలోనే తన ప్రాణాలను అర్పించాడని కొనియాడారు యువత సామాజిక మార్పు కోసం అన్యాయ లకు వ్యతిరేకంగా గొంతేత్త ల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామగల్ల అశోక్ గంధమాల మనోహర్, గంగరబోయిన సమ్మయ్య ,బొడ్డు కరుణాకర్, భాషెట్టి శోభ, కర్రె రాములు, కొమ్ము శిరీష, కస్తూరి కవిత పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఘనంగా స్వామీ వివేకానంద వర్ధంతి..

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ లో ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతి జరిగింది, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, కొడాలి జాహ్నవి , ఎం.ఆర్.కె చౌదరి, చంద్రమోహన్ రెడ్డి,



అబ్బూరి పరమేశ్వరరావు, రావిపాటి కోటేశ్వరరావు, కర్రి నాని, సురేంద్ర, సూది గుంట్ల శ్రీనివాస్, పెదపూడి రాజేష్, శేఖర్ యాదవ్, రాఘవేంద్రరావు, రాజేందర్ రెడ్డి , దప్పులపూడి వినోద్, మంచినేని తులసి, టిడిపి మియాపూర్ డివిజన్ కార్యకర్తలు మరియు అభిమానులు వచ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియం కు కదిలిన కాంగ్రెస్ నాయకులు...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో మల్లికార్జున్ ఖర్గే ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల%ఐ% మండల అధ్యక్షుల సమ్మేళనంకు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ నుండి నర్మేట కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరారు. గ్రామ శాఖ అధ్యక్షులు మొతకాని కనకయ్య నంగునూర్ మండల కిషన్ సేల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు కిరణ్, గ్రామ ఇందిరమ్మ కమిటీ కార్యకర్తలు నర్సింలు, రాజిరెడ్డి, శంకరయ్య, వినోదు, యాదయ్య, పరశు రాములు, దామోదర్, రామ్ రెడ్డి, రాజు చారి, సంతోష్ చారి, బాలకృష్ణ, శేఖర్, మహేష్ లు పాల్గొన్నారు.

## వినతులను సకాలంలో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

### ఆర్ టి ఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్ టి ఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతి, శాఖల వారిగా కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీ ఐ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టం అమలు, ఎదురయ్యే సవాళ్లు చట్టాన్ని సమర్ధవంతంగా ఉపయోగించడం వంటి అంశాలపై కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో సరైన రూపంలో అందించాలని అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత జవాబుదారీతనం పెంచడానికి ఆర్టీ ఐ చట్టం అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలిన గ్రామస్థాయి నేతలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు, శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో



జరగబోయే గ్రామస్థాయి నేతల సమావేశానికి బయలుదేరిన చేర్యాల మండల కాంగ్రెస్ శ్రేణులు. హైదరాబాద్కు తరలిన వారిలో చేర్యాల కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మండల నాయకులు, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# భారత్- బంగ్లాదేశ్? సిరీస్?పై రాని స్పష్టత

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానులకు బ్యాడ్ న్యూస్! భారత క్రికెట్ జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్? పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్?లో ప్రత్యర్థి బంగ్లాతో టీమ్ఇండియా మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. అయితే ఈ పర్యటన రద్దయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ టూర్?కు సంబంధించి భారత ప్రభుత్వం నుంచి బీసీసీఐ ఇంకా అనుమతి రాలేదని తెలిసింది.ఆగస్టు 17న ఈ పర్యటనలో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే బంగ్లాదేశ్?లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ద్వైపాక్షిక సంబధాల నేపథ్యంలో టీమ్ఇండియాను అక్కడకు పంపడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తోంది. బంగ్లాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉండడంతో ఆటగాళ్ల భద్రత విషయంలో అస్సలు రాజీ పడేదే లేదని భారత ప్రభుత్వం భావిస్తోందట. ఈ కారణంగానే ఈ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరోవైపు, భారత ప్రభుత్వం అనుమతి లేకుండా టీమ్ఇండియా ప్లేయర్లను బంగ్లాదేశ్ పంపడం కుదరదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది.ఈ పర్యటనపై రీసెంట్?గా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాట్లాడింది. భారత్?కు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని తెలిపింది. అయితే వచ్చే నెలలో ఈ సిరీస్? జరగకపోతే, నెక్స్ట్ విండోలోనైనా షెడ్యూల్ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతోంది. అయితే దీనిపై త్వరలోనే బీసీసీఐ- బీసీబీ సంయుక్తంగా ఓ ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. సిరీస్?ను వాయిదా వేస్తారా? లేదా పూర్తిగా రద్దు చేస్తారా? అనేది అప్పుడే క్లారిటీ రానుంది.ఇక బంగ్లాకు భారత ఆటగాళ్లను పంపడంలో ఇబ్బంది ఉంటే తటస్థ వేదికల్లోనైనా మ్యాచ్?లు నిర్వహిస్తే బాగుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆప్షన్?కు కూడా పరిశీలించాలని క్రికెట్ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. కాగా, ఐసీసీ టోర్నీల్లో ప్రస్తుతం భారత్- పాకిస్థాన్ మ్యాచ్?లు ఇలాగే పోటీ పడుతున్నాయి. అయితే టీ20, టెస్టులకు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో రోహిత్, విరాట్ బంగ్లా పర్యటనకు వెళ్లే అవకాశం ఉండేది. ఈ టూర్?లో వన్డే సిరీస్?లో రో-కో ఆడతారని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# గిల్ దెబ్బకు దిగ్గజాల రికార్డులు గల్లంతు

**అక్షిత ప్రతినిధి :**

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా ఆడింది. టెస్ట్ రెండో రోజున కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ డబుల్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో గిల్ ఇప్పటివరకు తన టెస్ట్ కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన అతను 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగుల భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో, గిల్ తన పేరు మీద అనేక పెద్ద రికార్డులను క్రియేట్ చేశాడు. శుభ్‌మన్ గిల్ తన మొదటి రోజు స్కోరు 114 పరుగులకు మొదలు పెట్టి.. రవీంద్ర జడేజాతో కలిసి 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. తర్వాత వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 144 పరుగులు జోడించాడు. ఆల్ రౌండర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరూ కెప్టెన్ గిల్‌కు సపోర్టుగా నిలిచారు. రవీంద్ర జడేజా సెంచరీ మిస్ అయితే వాషింగ్టన్ తన అర్ధ సెంచరీని మిస్ చేసుకున్నాడు. జడేజా 89 పరుగులు చేయగా, సుందర్ 42 పరుగులు అందించాడు. ఈ రికార్డ్ బ్యాటింగ్ కారణంగా, గిల్ మొత్తం 12 రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు.

1. టెస్టుల్లో భారత కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు: 2019 లో పూణేలో దక్షిణాఫ్రికాపై 254 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ రికార్డ బ్రేక్ చేశాడు.
2. ఇంగ్లాండ్‌లో భారత బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు: 1979లో ది ఓవల్‌లో సునీల్ గవాస్కర్ చేసిన 221 పరుగుల రికార్డును శుభ్‌మాన్ గిల్ రికార్డ్ బ్రేక్ చేశాడు.
3. విదేశీ గడ్డపై 250ం పరుగులు చేసిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్: వీరేంద్ర సెహ్వాగ్ (309, ముల్తాన్ , 254, లాహెూర్) రాహుల్ ద్రవిడ్ (270, రావల్పిండి) తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్‌గా గిల్ నిలిచాడు.
4. విదేశాల్లో టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన రెండవ భారత కెప్టెన్: విరాట్ కోహ్లీ 2016లో నార్త్ సౌండ్‌లో వెస్టిండీస్‌పై 200 పరుగులు చేశాడు.
5. టెస్టలలో డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్: మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ (7 సార్లు) తర్వాత డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు.
6. టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన రెండవ అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్: గిల్ 25ఏళ్ల 298 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. దీనికంటే ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 23ఏళ్లు 239 రోజుల వయసులో డబుల్ సెంచరీ చేశాడు.
7. ఇంగ్లాండ్‌లో టెస్ట్‌ల్లో 250ం పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్: ఇంగ్లాండ్‌లో టెస్ట్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌లో 250 కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. ఈ ఘనతను ఆస్ట్రేలియాకు చెందిన బాబ్ సింప్సన్ (311 పరుగులు, 1964) దక్షిణాఫ్రికాకు చెందిన గ్రాహం స్మిత్ (277, 259 పరుగులు, 2003) చేశాడు.
8. ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్టుల్లో సెంచరీలు సాధించిన నాల్గవ భారతీయుడు: మొహమ్మద్ అజారుద్దీన్, దిలీప్ వెంగ్‌సర్కార్, రాహుల్ ద్రవిడ్ (రెండుసార్లు) తర్వాత ఈ ఘనత సాధించిన నాల్గవ భారతీయ బ్యాట్స్‌మన్ గిల్.
9. ఇంగ్లాండ్‌పై వరుసగా టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్: విజయ్ హజారే , మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు.
10. కెప్టెన్‌గా మొదటి టెస్ట్‌లో సెంచరీ, రెండవ టెస్ట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండవ భారతీయుడు: తన కెప్టెన్సీ కెరీర్‌లోని మొదటి రెండు టెస్ట్‌లలో సెంచరీ, డబుల్ సెంచరీ సాధించిన సునీల్ గవాస్కర్ తర్వాత గిల్ ఈ ఘనతను సాధించాడు.
11. శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ 2011లో లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌పై 193 పరుగులు చేశాడు. ఇది ఒక ఆసియా కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు.
12. శుభ్‌మాన్ గిల్ ఇప్పుడు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు 2004లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై అజేయంగా 241 పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది.



# మేక్ ఇన్ ఇండియాకు షాక్

**భారత్ లక్ష్యాలకు చైనా గండి**

**దేశంలో ఐఫోన్ల ఉత్పత్తికి ఎదురుదెబ్బ**

**ఫాక్స్‌కాన్ ప్లాంట్ నుంచి 300 డ్రాగన్ ఇంజినీర్లు ఔట్**

**అమెరికాతో ట్రేడ్ వార్ నేపథ్యంలో ప్రాధాన్యం**

**వ్యూహాత్మకంగా అడుగులేస్తున్న జిన్‌పింగ్ సర్కారు**

**మన మార్కెట్‌పై విదేశీ సంస్థల్లో తగ్గుతున్న ఆసక్తి**

ప్రపంచ మార్కెట్‌లో తయారీ హబ్‌గా ఎన్నో ఏండ్ల నుంచి పేరుగాంచిన చైనా.. ఆ హోదాను అంత సులభంగా వదులుకుంటుందా? అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో భారత్‌కు అందివస్తున్న అవకాశాలను చూసి ఊరుకుంటుందా? మోదీ సర్కారు మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను డ్రాగన్ కంట్రీ వ్యూహాత్మకంగా దెబ్బ తీస్తుండటాన్ని చూస్తే ఇప్పుడివే ప్రశ్నలు తలెత్తుతున్నాయి మరి.

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. ఇన్నాళ్లూ ఐఫోన్ల తయారీకి పొరుగు దేశంపై ఆధారపడిన యాపిల్.. కొంతకాలం నుంచి భారత్‌పై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక్కడి ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఊపందుకున్నది. అయితే ఇప్పుడు ఫాక్స్‌కాన్ యూనిట్ నుంచి ఏకంగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు వెళ్లిపోతున్నారు. ఇది ఎప్పుడూ జరిగే మార్పు కంటే చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

## వ్యూహాత్మకంగా..


ఓవైపు అమెరికాతో ట్రేడ్ వార్.. మరోవైపు భారత్‌తో సరిహద్దు సమస్యలున్న తరుణంలో చైనా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిషేధాజ్ఞలు విధించిన జిన్‌పింగ్ ప్రభుత్వం.. అక్కడి నిపుణులు భారత్, వియత్నాం తదితర దేశాల్లో పనిచేస్తుంటే వెనక్కి పిలవాలని కూడా ఆ దేశ కంపెనీలను, రెగ్యులేటర్లకు స్పష్టం చేసింది. తద్వారా తమకు పోటీగా వచ్చే దేశాల్లో నైపుణ్యాభివృద్ధిని అడ్డుకోవాలని భావిస్తున్నది. నిజానికి అమెరికాకు చెందిన యాపిల్.. భారత్‌కు తరలిపోతే, ఆ తర్వాత చైనాలోని ఎన్నో అమెరికన్ టెక్నాలజీ కంపెనీలూ అదే దారిలో క్యూ కడుతాయి. అందుకే పరిస్థితి చేయి దాటకముందే చైనా అప్రమత్తమైందన్న అభిప్రాయాలు ఇప్పుడు అంతటా వినిపిస్తున్నాయి. అయితే ఇదిప్పుడు మేక్ ఇన్ ఇండియాకు శరాఘాతమవుతున్నది.

## ఇతర రంగాల్లో..

టెక్నాలజీ, ఫార్మా, రక్షణ, ఆటో తదితర రంగాల్లో భారత్ పెట్టుకున్న అభివృద్ధి ఆశల్ని చైనా చిదిమేస్తున్నది. భారత్‌కు వద్దామనుకున్న అక్కడి విదేశీ సంస్థల ప్లాన్లకు ఒక్కసారిగా చైనా వ్యూహాలు బ్రేకులు వేశాయనే చెప్పవచ్చు మరి. ఇక అమెరికా-చైనా మధ్య కుదురుకుంటున్న పరిస్థితులు సైతం అక్కడి విదేశీ సంస్థల్లో భారత్‌పట్ల ఇంతకుముందున్న ఆసక్తిని తగ్గించేస్తున్నాయి.

## భారత్‌కు చెక్

2026కల్లా భారత్‌లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని అమెరికాకు చెందిన యాపిల్ భావిస్తున్నది. ట్రంప్ హయాంలో చైనాను నమ్ముకుంటే ఎప్పటికైనా ఏ రకంగానైనా ఇబ్బందేనని భావిస్తున్న యాపిల్.. భారత్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది. ఈ క్రమంలోనే తమ ప్రధాన భాగస్వామి ఫాక్స్‌కాన్‌కు చెందిన భారతీయ ప్లాంట్లలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ని వేగవంతం చేస్తున్నది. అయితే ఈ ప్లాంట్ల నుంచి ఒక్కసారిగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లను ఆ దేశం వెనక్కి పిలిచింది.దీని వెనుక జిన్‌పింగ్ సర్కారు ఆదేశాలున్నట్టు సమాచారం. భారత్‌లో ఐఫోన్ల తయారీకి చైనా ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణులే కీలకం. పైగా భారత్‌లో ఉద్యోగాల్లోకి తీసుకున్న స్థానికుల్లో నైపుణ్యాల పెంపునకు అవసరమైన శిక్షణ ఇచ్చేది కూడా చైనా నిపుణులే. దీంతో ఉత్పత్తితోపాటు ఇక్కడి ఉద్యోగావకాశాలకూ బ్రేక్ పడ్డట్టు అవుతున్నది. నిజానికి రెండు నెలల క్రితం నుంచే భారత్ నుంచి చైనాకు ఎక్స్‌పర్ట్స్ తరలిపోతున్నట్టు బ్లూంబర్గ్ చెప్తున్నది. వీరిలో తైవాన్‌కు చెందినవారే పెద్ద ఎత్తున ఉండటంతో అసలుసిసలైన నైపుణ్యం వీడుతున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో దాదాపు 20 శాతం భారత్‌లోనే ఉత్పత్తి.చైనాలో ఇప్పటికీ పెద్ద ఎత్తున ఐఫోన్లను తయారుచేస్తున్న ఫాక్స్‌కాన్ కంపెనీ.. గత నాలుగేండ్లుగా భారత్‌లోనూ ఉత్పత్తిని క్రమేణా పెంచుతూపోతున్నది.గత ఏడాది రికార్డు స్థాయిలో దేశీయంగా 10 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఐఫోన్ల అసెంబ్లింగ్. వీటిలో సుమారు 7 బిలియన్ డాలర్ల విలువైనవి విదేశాలకు ఎగుమతి.
ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్యంలో మార్కెట్‌లోకి ఇటీవల విడుదలైన ఐఫోన్ 17 మాడళ్లనూ భారత్‌లోనే భారీగా తయారు చేయాలని చూస్తున్న యాపిల్.వెనక్కిపోతున్న చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లతో భారత్‌లో తగ్గనున్న ఉద్యోగ నియామకాలు. నైపుణ్య శిక్షణపైనా తీవ్ర ప్రభావం.అరుదైన ఖనిజాలపై చైనా ఆంక్షలతో ఆటో, రక్షణ, చిప్, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కలవరం.అంతటా యుద్ధ వాతావరణం
నెలకొంటున్న నేపథ్యంలో దేశీయం గా తయారవుతున్న డ్రోన్లు, యాంటీ -డ్రోన్ సిస్టమ్స్, యుద్ధ విమాన విడిభాగాలు తదితర ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఉత్పత్తికీ చైనాతో అడ్డంకులు.ఆధునిక ప్రపంచంలో యుద్ధాలన్నీ సాంకేతిక పరిజ్ఞానంతోనే నడుస్తుండటంతో స్వదేశీ పరిజ్ఞానంపై దృష్టి పెట్టాలంటున్న నిపుణులు.దశాబ్దాల కాలంగా రక్షణ రంగ అవసరాల కోసం రష్యా, అమెరికా, ఫ్రాన్స్ దేశాలపైనే అధికంగా ఆధారపడుతున్న భారత్.విదేశీ పెట్టుబడులపైనే ఆధారపడకుండా బడ్జెట్‌లో రక్షణ రంగ కేటాయింపులను పెంచితేనే మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరుతాయన్న అభిప్రాయాలు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# ఈసారి దేశ జీడీపీ 6.4-6.7%

**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంపై సీఐఐ అంచనా**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతం నుంచి 6.7 శాతం మధ్యలో నమోదుకానున్నదని భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) అంచనావేస్తున్నది. అంతర్జాతీయ రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా డిమాండ్ అధికంగా ఉన్నదని సీఐఐ నూతన ప్రెసిడెంట్ రాజీవ్ మెమానీ తెలిపారు. వస్తు సేవల పన్నులను హేతుబద్ధీకరించడం, కీలక వస్తువులపై 5 శాతం జీఎస్టీ విధింపు, లగ్జరీ ఉత్పత్తులపై 28 శాతం, ఇతర ప్రొడక్ట్‌లపై 12-18 శాతంతో పన్ను విధిస్తున్నది. ప్రస్తుతం జీఎస్టీ 5, 12,18, 28 శాతం శ్లాబుల్లో విధిస్తున్నారు.ఈసారి సాధారణం కంటే అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉండటం, రిజర్వుబ్యాంక్ నగదు నిల్వల నిష్పత్తిని తగ్గించడంతో మార్కెట్లో నిధుల ప్రవాహం పెరగడం, క్రమంగా ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వృద్ధికి ఊతమివ్వనున్నాయన్నారు. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.4-6.7 శాతం మధ్యలో నమోదుకానున్నదని చెప్పారు. అయినప్పటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయన్న ఆయన..బాహ్య ప్రపంచంతో వాణిజ్య ఒప్పందాలు తగ్గుముఖం పట్టడం ప్రతికూల ప్రభావం చూపే ఆస్కారం ఉన్నదని చెప్పారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోలియం తేవాలి

జీఎస్టీ పరిధిలోకి పెట్రోలియం ఉత్పత్తులతోపాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, ఆల్కహాల్‌ను కూడా తీసుకురావాలని ఆయన సూచించారు. తద్వారా దేశవ్యాప్తంగా ధరలు ఒకేస్థాయికి దిగిరానున్నట్లు చెప్పారు.

# పాశ మైలారం పేలుడు ప్రమాద స్థలాన్ని సందర్శించిన బి.జె.ఎం.సి ప్రతినిధులు..

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**




పాశమైలారం సిగాచీ ఇండస్ట్రీస్ పేలుడు ఘటన ప్రాంతాన్ని సందర్శించిన బి.జె.ఎం.సి రాష్ట్ర అధ్యక్షుడు డా. నాగార్జున, మరియు బి.జె.ఎం.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచర్ల బాలు మహేందర్, బాధితుల పట్ల న్యాయం కోరుతూ, వారికి మద్దతు ప్రకటించారు. భారతీయ జనతా మజ్దూర్ సెల్ (బిజెఎంసీ) బృందంతో కలిసి డా. నాగార్జున , కంచర్ల బాలు మహేందర్ పాశమైలారం లోని సిగాచీ ఇండస్ట్రీస్ లో జరిగిన ఘోర ప్రమాద స్థలాన్ని శుక్రవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, వారికి పూర్తి భరోసా ఇచ్చారు. సిగాచీ ఇండస్ట్రీస్ యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ను తక్షణమే విడుదల చేయాలిప్రతి బాధిత కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించాలి. గాయపడిన వారికి ఉన్నతమైన వైద్య సహాయం మరియు పునరావాసం అందించాలి. ఈ ఘటనపై విస్తృతంగా దర్యాప్తు జరిపి అలసత్వం వహించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, అన్నిసంబంధిత నియంత్రణా సంస్థలు అధిక ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేస్తూ, సూత్రప్రాయంగా తనిఖీలు చేయాలని ఆదేశించాలి. ఈ విషాద సమయంలో బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని డా. నాగార్జున కోరారు. కష్టకాలంలో కార్మికులకు , వారి కుటుంబాల అండగా ఉంటామని బి.జె.ఎం.సీ బృందం ఈ సందర్భంగా పేర్కొంది.

# తాటి చెట్టు మీద నుంచి జారిపడి వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



తాటికల్లు కోసం తాటి చెట్టు పైకెక్కిన వ్యక్తి జారిపడటంతో మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోల్కంపల్లికి చెందిన గుండ్ల జంగయ్య తాటికల్లు అమ్మకమే జీవనాధారంగా జీవిస్తూ వచ్చాడు. ఎప్పటిలాగే కల్లు కోసం చెట్టు ఎక్కిన జంగయ్య ప్రమాదవశత్తు జారీ కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే జంగయ్య తుది శ్వాస విడిచాడు. మృతుడికి భార్య జంగమ్మ కుమారుడు అనిల్ కుమార్ వివాహమైన కుమార్తె ఉన్నారు. జంగమ్మ భర్త జంగయ్య మృతిచెందగా కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. జంగయ్య మృతితో పోల్కంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కొమురయ్య జీవితం ఆదర్శప్రాయం

## కొమురయ్యకు ఘన నివాళులు



**శంషాబాద్, అక్షిత ప్రతినిధి :**

శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి పోరాట యోధుడు అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకొని తెలంగాణ పోరాటంలో కురుమలు చేసిన త్యాగాలు బలిదానాలు స్మరిస్తూ అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ నాయకులు కర్రె మధుసూదన్ కుర్మ , శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, తుల్జా విజయ్ కుమార్, బుడుగు మహేందర్, శంషాబాద్ మున్సిపాలిటీ కురుమ సంఘం నాయకులు, మండల నాయకులు అందరూ కలిసి నివాళు లు అర్పించడం జరిగింది.

# హైదరాబాద్ కు తరలిన గ్రామస్థాయి నేతలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే గ్రామస్థాయి నేతల సమావేశానికి, శుక్రవారం కాంగ్రెస్ చేర్యాల మండల శాఖ అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియానికి బయలుదేరిన చేర్యాల మండల కాంగ్రెస్ శ్రేణులు. హైదరాబాద్కు తరలిన వారిలో జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మండల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు.



# ఖమ్మం రోటరీ క్లబ్ ఖమ్మం సభ్యులకు అవార్డులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ ఇటీవలె హైదరాబాద్ లో జరిగిన డిస్టిక్ అవార్డ్స్ నైట్ 2024-25 కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ 3150 కాకతీయ బెస్ట్ ప్రెసిడెంట్ సిల్వర్ అవార్డును అవార్డ్స్ కమిటీ చైర్మన్ ఆర్ టి ఎన్ డాక్టర్ పి విష్ణు బాబు డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024-25 ఆర్ టి ఎన్ కే శరత్ చౌదరి ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ మాట్లాడుతూ మున్నేరు ఫ్లడ్ వరదలు వచ్చిన సందర్భంగా దాతల సహాయంతో 25 లక్షలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపిణీ ఆ వరదలు కారణంగా నష్టపోయిన ప్రభుత్వ ఆరు స్కూలు రిపేర్ కి 16 లక్షలు ఆ ఆరు స్కూళ్లను రిపేర్ చేయించి వారికి కావాల్సిన బెంచిలు బీరువాలు టేబుల్స్ చైర్లు ట్యాబ్ వంటసామగ్రి ఆటవస్తులు ప్రహరీ గోడ పునర్నిర్మాణం రంగులు వేయించడం వాల్ రేటింగ్ నిరుపేదల మహిళలకు కుట్టు మిషన్లు స్కూల్ విద్యార్థులకు సైకిల్ లు అందించడం. ఈ రెండింటికి కలిపి 50వేలు ఖర్చు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడం రోటరీ లింబ్ సెంటర్ లో 16 లక్షలతో పేదలకు డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఏర్పాటు చేసి మార్కెట్ రేట్ కంటే సగం ధరలకు అందించడం 40 లక్షల రూపాయల ఖర్చుతో 1000 కృత్రిమ పాదాలను ఏర్పాటు చేసి దివ్యంగులకు అందించడం వైరా ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిలకు స్కూల్ యూనిఫామ్ కొరకు 2 లక్షల 50 వేలు మొత్తం ఒక కోటి రూపాయలను వివిధ సంస్థల నుండి తమవంతుగా తీసుకొచ్చి పేద ప్రజలకు




ఉపయోగించినందుకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 జిల్లా డిస్టిక్ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు మాట్లాడుతూ తను చేసిన పలు సేవలను గుర్తించి అవుట్ స్టాండింగ్ డిప్యూటీ గవర్నర్ ( అత్యుత్తమ డిప్యూటీ గవర్నర్ ) అవార్డును అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అసిస్టెంట్ గవర్నర్ భూషణ్ రావు కు రోటరీ క్లబ్ కు సర్వీస్ కింద ఒక లక్ష రూపాయలను డొనేట్ చేసినందుకు అప్రిసియేషన్ ఎ యస్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును అందించారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సర్వీస్ కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు మాట్లాడుతూ ఎన్నారై ఏకం (యూఎస్ఏ) వాసవి తానా ఫౌండేషన్ (యూఎస్ఏ) టాట్ ఫౌండేషన్ చేతన ఫౌండేషన్ డిస్టిక్ ఎన్నారై వంటివి పై అన్ని సంస్థల నుండి క్లబ్ యొక్క నిర్మాణ నిర్వహణలో ఆర్థిక సహాయం కొరకు తమ వంతు ముఖ్యమైన పాత్ర పోషించినందుకు గాను పిల్లర్ ఆఫ్ రోటరీ అవార్డు ను అందుకున్నానని అన్నారు. గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిధులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ పేదలవాదుడుగా చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రిసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది. గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిధులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రిసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది . అలాగే జిల్లాలో అనేక సేవలు చేసినందుకు గాను రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంస్థకు గోల్డ్ సిల్వర్ బ్రానజ్ (కంచు) అవార్డులు అందుకోవడంతో పాటు ప్రాజెక్టుల కింద డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభించినందుకు డయాగ్నస్టిక్స్ అవార్డు మున్నేరు వరద బాధితులను ఆదుకున్నందుకు ఆపద్బాంధవు ప్రాజెక్ట్ అవార్డు జిల్లా మీటింగ్ నిర్వహించినందుకు కో హోస్ట్ అవార్డు మరియు పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల ఇచ్చినందుకు ఎంపవరింగ్ సర్టిఫికెట్ విపత్తు సమయంలో పేదలకు సహాయ చేసినందుకు ఆపద్బంధు సర్టిఫికెట్ ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మించినందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి విద్యార్థినీ లకు యూనిఫాంలు అందించినందుకు బెస్ట్ సర్వీస్ సర్టిఫికెట్ లను కైవసం చేసుకుంది.

# విద్యుత్ ఘాతంతో గేదెల మృతి



**నడిగూడెం,అక్షిత న్యూస్:,**

మండలం లోని రామాపురం ఊర చెరువు వద్ద విద్యుత్ షాక్ తో ఏడు గేదెలు మృతి చెందాయి. బూతుకూరి రామిరెడ్డికి చెందిన మూడు గేదెలు, బంక శంకర్ కు చెందిన ఒక గేదె,తోడేటి శ్రీను కు చెందిన గేదె, నేలమూరు శ్రీనుకు చెందిన రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధితులు తెలిపారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి...!

**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి...!!**

**రిజిస్టర్లన్నీ అప్డేట్ ఉండాలి...!!!**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలి...**

**టి బి రహిత జిల్లా గా ఉండేందుకు కృషి....**

**మెనూ ప్రకారం భోజనం అందించాలి...**

**విద్యార్థులు మంచిగా తినాలి.. బాగా చదవాలి....**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రెవెన్యూ పరంగా వివిద అంశాల్లో ఎలాంటి పెండింగ్ ఉండకూడదని, మండలాల్లో వైద్య సేవలు మెరుగు పడాలని, ప్రభుత్వం రూపొందించిన... మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు శుక్రవారం దేవరోప్పుల మండల తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీవిబి ని...కలెక్టర్ సందర్శించారు ముందుగా మండల తహసీల్దార్ కార్యాలయంకి వెళ్లిన కలెక్టర్... భూభారతి సదస్సు ల్లో వచ్చిన దరఖాస్తు లను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి... విచారణ పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ కి సంబందించిన ఏవీ కూడా పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. వివిధ సమస్యల పైన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం పి ఎచ్ సి కి వెళ్లి సంబంధిత రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు ఓపి, ఇన్ పేషంట్, డెలివరీ, ఫార్మసి,వ్యాక్సిన్,అసంక్రామిత వ్యాధుల రిజిస్టర్ లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వాటిని అప్డేట్ చేయాలన్నారు పి హెచ్ సి లో నార్మల్ డెలివరీ అయ్యేల చూడాలని మెడికల్ అధికారికి సూచించారు.. క్లిష్ట తరంగా ఉండే కేసులను మాత్రమే జి సి హెచ్ కి పంపాలన్నారు టి బి ముక్త భారత్ కార్యక్రమం లో భాగం గాటి.బి బారిన పడే అవకాశం ఉన్న వారిని గుర్తించి.. స్క్రినింగ్ చేసి.. అవసరమైన వారికీ ఎక్స్ రే చేసి , టి బి నిరార్ధన పరీక్ష కి ల్యాబ్ కి పంపాలన్నారు వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి.. వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించాలన్నారు చివరగా కేజీవిబి కి వెళ్లి మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ ని



పరిశీలించి.. మెనూ ని తప్పకుండ ఫాలో అవ్వాలని ...రిజిస్టర్ లో టిఫిన్, లంచ్, డిన్నర్ సమయం లో మధ్యాహ్నం భోజన కమిటీ సభ్యులు తప్పకుండా సంతకం చేయాలన్నారువిద్యార్థులు మంచిగా తినాలని.. ఆరోగ్యం గా ఉండాలని...చదువు మీద శ్రద్ధ పెట్టాలని అన్నారు..మంచిగా తింటేనే ఆరోగ్యం బాగుంటుందని.. చదువు మీద దృష్టి పెట్టడం వీలు అవుతుందన్నారు ప్రతి ఒక్కరూ యూనిఫామ్ తప్పకుండా ధరించాలన్నారు. పాఠ్యంశాల భోధన ఎలా ఉంది.. భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మెడికల్ ఆఫీసర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతుండగా ఇన్నోవాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన కొమ్మూరి నరసింహారెడ్డి (60) తన వ్యక్తిగత పనుల నిమిత్తం చేర్యాలకు వచ్చి అయ్యప్ప దేవాలయం పరిసర ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంతో మూల మలుపుతుండగా వెనుక నుండి అతివేగంగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వంట సిబ్బందికి బిల్లులు ఇవ్వకపోవడం దారుణం

**వనపర్తి,అక్షిత ప్రతినిధి :**



వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సందర్శనలో భాగంగా శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ%ౌ% ప్రభుత్వ పాఠశాలల్లో వంటలు చేసే సిబ్బందికి 18 నెలలుగా బిల్లులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వంట సిబ్బందే తమ ఖర్చులతో బియ్యం తప్ప మిగిలిన 32 రకాల సరుకులు కొనుగోలు చేసి, పిల్లల ఆకలిని తీరుస్తుండటం ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కొందరు మహిళలు తమ ఒంటి మీద ఉన్న బంగారం తాకట్టు పెట్టి వంట సరుకులు తెచ్చే పరిస్థితి ఏర్పడిందని, ఇది అత్యంత దుర్భాగ్యకరమన్నారు. వనపర్తిలో ముఖ్యమంత్రి చదివిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి పరిస్థితులు ఉంటే రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో పరిస్థితి ఏంటి? అని సతీష్ యాదవ్ ప్రశ్నించారు. వెంటనే కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి వంట సిబ్బందికి బిల్లులు చెల్లించాలని, లేకపోతే విద్యార్థులు, వంట సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, గంధం భరత్, పాల్గొన్నారు.

# ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకొరగాలి

**సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితాలను గడిపి కోర్టుల కేసులపాలై నష్టపోయిన ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకు ఓరగాలి అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి చితికిపోయారని వారు కూడా ఉంటారో ఉడుతారో తెలియని పరిస్థితిని ఉందని ఆయన అన్నారు. ఏదో ఒకచోట ప్రతిరోజు ఉద్యమకారులు చనిపోతూనే ఉన్నారని ఇంకా ఎప్పుడు ఉద్యమకారుల గురించి పట్టించుకుంటారో తెలియడంలేదని ఆయన అన్నారు. నకరేకల్లు. నియోజకవర్గం నోముల గ్రామానికి చెందిన మాదాసు నాగరాజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసులపాలై నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు జైలు జీవితం గడిపి ఆర్థికంగా నష్టపోయి చితికిపోయి నిన్నగాక మొన్న చనిపోయారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజా పాలనలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే జీవో జారీ చేయాలని ఉద్యమకారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# దహాగా పాత్రలో అమీర్‌ఖాన్

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అమీర్‌ఖాన్, నాగార్జున వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై హైప్ క్రియేట్ అయింది. ప్రతినాయకుడు సైమన్ పాత్రలో ఇప్పటికే విడుదల చేసిన నాగార్జున ఫస్ట్‌లుక్ అందరిని ఆకట్టుకుంది. గురువారం దహాగా అనే పాత్రలో అమీర్‌ఖాన్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన ట్కాస్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్, రచన–దర్శకత్వం: లోకేష్ కనకరాజ్, తెలుగు రిలీజ్: ఏషియన్ మల్టీప్లెక్సెస్.



# ఆంధీ వస్తున్నది..

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన తొలి పాన్ ఇండియా సినిమా 'హరిహర వీరమల్లు'. ఆయన నటించిన తొలి జానపద చిత్రం కూడా ఇదే కావడం విశేషం. ఇందులో పవన్‌కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రను పోషించారు. చరిత్రలో ఉన్న పాత్రలను తీసుకొని జానపద ధోరణిలో తీసిన కాల్పనిక కథాంశమిది. ఈ ప్రతిష్టాత్మక ఫోక్లర్ చిత్రాన్ని కొంతభాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా, ప్రస్తుత దర్శకుడు ఎ.ఎం.జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకరరావు భారీబడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని గురువారం అభిమానుల సమక్షంలో హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ చేశారు. ట్రైలర్‌ని మించి సినిమా ఉంటుందని చిత్ర సమర్పకుడు ఏ.ఎం.రత్నం అన్నారు. పవన్‌కల్యాణ్ హృదయాన్ని ప్రతిబింబించేలా సినిమా ఉంటుందని నిర్మాత ఎ.దయాకరరావు పేర్కొన్నారు.





# మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా!

'గతంలో ఎస్వీసీ సంస్థ నిర్మించిన 'జాను' సినిమాలో నటించాను. 'తమ్ముడు' కోసం ఆ సంస్థ నుంచి మళ్లీ కాల్ రాగానే మరో ఆలోచన చేయకుండా వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్‌టెస్ట్‌లో ఓకే అయ్యాను. డైరెక్టర్ శ్రీరామ్‌వేణు ఈ సినిమా గురించి చెబుతూ 'అడవుల్లో షూటింగ్ చేయాల్సి వుంటుంది.. అభ్యంతరం అయితే చెప్పండి?' అనడిగారు. నేను ఛాలెంజ్‌గా తీసుకొని చేస్తానని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంటరయ్యాను.' అని కథానాయిక హర్ష బొల్లమ్మ తెలిపారు. నితిన్ కథానాయకుడిగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన ప్రస్టేజియస్ మాస్ ఎంటైర్టైనర్ 'తమ్ముడు' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయికల్లో ఒకరైన వర్ష బొల్లమ్మ గురువారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో నా పాత్ర పేరు చిత్ర. నితిన్ క్యారెక్టర్ పేరు జై. హీరోకు డ్రైవింగ్ ఫోర్స్‌లా నా పాత్ర ఉంటుంది. జై కు అన్ కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. మా మధ్య రిలేషన్ చాలా బావుంటుంది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసేసే కేరక్టర్ చిత్రది.



# మధ్యతరగతి జీవన చిత్రం

మధ్యతరగతి జీవితాలకు అద్దం పట్టే కథతో తెరకెక్కిన సినిమా 'సోలో బాయ్'. గతంలో మేం చేసిన 'బట్టల రామస్వామి బయోపిక్' ఓ ప్రయోగం. అది మాకు అన్ని విధాలా వర్కవుట్ అయ్యింది. నిర్మాణం విషయంలో ఆ సినిమా నుంచి నేర్చుకున్న పాఠాలను బేస్ చేసుకొని, తగు జాగ్రత్తలతో 'సోలో బాయ్' తీశాం. ప్రేక్షకులకు అన్ని రకాలుగా వినోదాన్ని పంచే సినిమా ఇది' అని నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ అన్నారు. 'బిగ్‌బాస్'ఫేం గౌతమ్‌కృష్ణ, రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి ప్రధాన పాత్రధారులుగా, నవీన్‌కుమార్ దర్శకత్వంలో సెవెల్‌హిల్స్ సతీష్ నిర్మించిన చిత్రం 'సోలో బాయ్' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం నిర్మాత సతీష్ విలేకరులతో ముచ్చటించారు. కెరీర్ ప్రారంభంలో దర్శకత్వ శాఖలో పనిచేశానని, తర్వాత రియల్ ఎస్టేట్ వల్ల ఆర్థికంగా నిలదొక్కుకున్నానని, సినిమాపై పాషన్‌తో ఈ సినిమా తీశానని ఆయన తెలిపారు. మెగాఫోన్ పట్టుకోవడం తన లక్ష్యమనీ, త్వరలోనే దర్శకత్వం వహిస్తానని ఈ సందర్భంగా సెవెన్‌హిల్స్ సతీష్ చెప్పారు.

# ఆ మూడు రోజులు

సమంత ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకుంటుంది. తన ఫిట్‌నెస్ వీడియోలను తరచూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది. కొన్ని సందర్భాల్లో తాత్వికతను ప్రతిబింబించే కొటేషన్స్‌తో అభిమానులకు ప్రేరణనిస్తుంది. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ తన జీవితాన్ని బాగా ప్రభావితం చేసిన ఓ మంచి అలవాటు గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. అనారోగ్యం బారిన పడిన తర్వాత తన జీవనశైలిలో చాలా మార్పులు చేసుకున్నానని, అన్నింటికంటే ముఖ్యంగా ఓ మూడు రోజులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల ఎప్పుడూ లేనంతగా మానసిక ప్రశాంతత లభించిందని చెప్పింది. 'ఓ సందర్భంలో మూడు రోజుల పాటు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని బలంగా నిర్ణయించుకున్నా. సెల్‌ఫోన్ స్విచాఫ్ చేసిపెట్టా. మొదట కొంత ఇబ్బందిగా అనిపించినా తర్వాత మెల్లగా అలవాటైంది. నాలో ఏదో తెలియని ప్రశాంతత మొదలైందనే భావన కలిగింది. మెదడు చురుగ్గా పనిచేసింది. నిర్ణయాల విషయంలో స్పష్టత వచ్చింది. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే ఇంత ప్రశాంతంగా ఉండొచ్చా అని నేను ఆశ్చర్యపోయా' అని చెప్పుకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'మా ఇంటి బంగారం' చిత్రంలో నటిస్తున్నది.



# బిఏఎస్ పిల్లలపై వివక్ష తగదు





## అందరిలాగే బుక్స్ ఇవ్వాలి

### ఒకే గదిలో కూర్చోబెట్టాలి

### నల్గొండ ఆల్ఫా స్కూల్ ముందు ధర్నా

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు ఆల్ఫా స్కూల్ యాజమాన్యం వివక్షతకు పాల్పడుతుంది. సరైన బుక్స్ ఇవ్వకుండా దళిత విద్యార్థులను ఒంటరిగా కూర్చోబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఈరోజు పేరెంట్స్ తో కలిపి ఆల్ఫా పబ్లిక్ స్కూల్ ముందు ఎర్రటి ఎండలో పేరెంట్స్ స్టూడెంట్స్ ఉదయము నుండి ధర్నా నిర్వహిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లలో దళిత విద్యార్థులకు ఉన్నత విద్య చదివించాలనే లక్ష్యం బూడిదలో పోసిన పన్నీరు లాగా మారుతుంది. నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఆల్ఫా పబ్లిక్ స్కూల్లో దళిత విద్యార్థులకు బుక్స్ ఇవ్వకుండా అందరినీ ఒకే క్లాసులో కాకుండా దళిత విద్యార్థులను సపరేట్గా కూర్చోబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. విద్యార్థులకు సరిగా వసతులు కల్పించకుండా నెల రోజులుగా తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురై ఈరోజు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆల్ఫా స్కూల్ ముందు ధర్నాకు దిగడం జరిగింది ఆల్ఫా స్కూలు యజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ మీ ఇష్టం ఉంటే ఉండండి లేదంటే వెళ్లిపోండి అని తెలుసుగా ప్రవర్తించారు జిల్లా కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిడి కలగజేసుకొని సమగ్రంగా విచారణ జరిపి ఆల్ఫా స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తను చెప్పిందే వినాలని ధోరణి ప్రదర్శిస్తున్నాయని అన్నారు కొద్ది రోజులుగా పెండింగ్ బిల్లులు ఉండొచ్చు కానీ బిల్లులు రాలేదని నేపంతో ఫీజులు కట్టమని పుస్తకాలు కొనుక్కోమని విద్యార్థులను స్కూలు నుండి బయటకు వెళ్లగొడుతున్న పరిస్థితులు ఉన్న కనీసం పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు ఇప్పటికైనా జిల్లాలో బిఏఎస్ స్కీమ్ కింద ఉన్న విద్యార్థులకు అందరికీ సమాన విద్యా అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు ఇదే కొనసాగితే భవిష్యత్తులో ఉద్యమ పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు ఆల్ఫా స్కూల్ ముందు జరిగే ధర్నా ఎస్సై టు టౌన్ సైదులు వారు విచ్చేసి మాట్లాడిన ఫలితం లేకుండా పోయింది కాబట్టి సోమవారం వరకు పేరెంట్స్ ఓపికతో ఉంటారని లేని పక్షంలో తమ విద్యార్థులను అందరినీ ఆ స్కూలు నుండి పంపితే ఇతర బిఏఎస్ స్కీం కింద స్కూళ్లలో జాయిన్ అవుతామని వారు తెలిపారు మా విద్యార్థుల భవిష్యత్తు ఆగం అవుతుందని ఎంతో మనోవేదనకు విద్యార్థినీ విద్యార్థులు గురవుతున్నారని పేరెంట్స్ వాపోయారు. డిడి సోషల్ వెల్ఫేర్ కు తెలియజేయుటకు ప్రయత్నించిన అందుబాటులో లేకుండా ఉన్నారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం అధికారులు తీసుకోవాలని అన్నారు.. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ మండల కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్ పేరెంట్స్ బండారు శంకర్ కత్తుల శివ టి రవితేజ రాజు పేర్ల నరసింహ కట్టా నవీన్ జి శ్రవణ్ వెంకటేష్ నాగరాజు ఎం రజిత మేడిపల్లి పల్లవి అరుణ మేడిపల్లి లక్ష్మీ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఉపాధ్యాయుడి బదిలీపై ఆగ్రహావేశం

### విద్యాశాఖను నిలదీసిన గిరిజన విద్యార్థి సమాఖ్య

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**



వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు డిప్యూటేషన్పై వనపర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీ అయిన విషయంపై బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తూ ఆయన పేర్కొన్నది ప్రకారయ ఆ ఉపాధ్యాయుడు రాష్ట్రంలోని ఒక ప్రధాన ఉపాధ్యాయ సంఘంలో నాయకత్వ స్థాయిలో ఉండగా, తనకు ఉద్యోగ బదిలీలో అన్యాయం జరిగిందని నెపంతో డిప్యూటేషన్ కోసం మంత్రులను ఆశ్రయించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నేతలు, మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి అతనిని వనపర్తికి బదిలీ చేయించారు. ఈ అంశంలో బీసీ, ఎస్సీ పేద విద్యార్థుల అవసరాలను పట్టించుకోకుండా పాఠశాలలో ఉన్న ఏకైక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని తొలగించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వనపర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇప్పటికే ఐదుగురు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, మరో ఉపాధ్యాయుడి అవసరం లేదని స్పష్టం చేశారు. కానీ వీపనగండ్ల మండల కేంద్ర పాఠశాలలో మాత్రం ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, తక్షణమే వనపర్తికి డిప్యూటేషన్పై వెళ్లిన ఉపాధ్యాయుడిని తిరిగి యథాస్థానానికి రప్పించాలని ఆయన జిల్లా విద్యాధికారిని కోరారు.ఇది కేవలం ఉపాధ్యాయుడి హక్కు విషయమే కాకుండా, వందలాది గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశమని శివనాయక్ గారు పేర్కొన్నారు.

# ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకం



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**

ఓటర్ జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకమని అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కె.సత్యనారాయణ రెడ్డి అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో జెడ్పిజెఎస్ హై స్కూల్లో 30 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ పసల రాంబాబు హాజరై ఓటర్ లిస్ట్ పారదర్శంగా ఉండాలని,ఏలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరి రావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఆర్ఐలు రాజేష్, ఉపేందర్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్టేడియం పరిశీలించిన డిఎస్డిఓ అక్బర్ ఆలీ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంప్ రాజీవ్ స్టేడియంను శుక్రవారం నల్గొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి అక్బర్ అలీ సందర్శించారు. క్రీడాకారులకు కల్పించవలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు, మైదానంలో నెలకొన్న సమస్యలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అక్బర్ ఆలీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ శ్రీనివాస్, క్రికెట్ క్రీడాకారుడు అతిఫ్, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, రామకృష్ణ రవీందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

### మండలంలో విషాదం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



పంట సాగు భారమై అప్పుల బాధతో ఓ యువ రైతు బలవన్మర ణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బి. రాజుయాదవ్ (35) అనే యువ రైతు తన తండ్రి పేరు మీద ఉన్న ఎకరం పొలంలో వరి సేద్యం చేస్తూ జీవనం గడుపుతున్నాడు. పొలం ఎండిపోవడంతో అప్పు తెచ్చి బోరు వేశాడు. అయినా నీళ్లు రాలేదు. దీంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి రాజు యాదవ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య లలిత, కుమా రుడు మనోజ్, కూతురు తేజస్వి ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు.

# ప్రతి రైతుకు న్యాయం చేయడమే మా కర్తవ్యం- ఆర్డీవో శ్రీనివాసులు

### భూ నిర్వాసిత రైతులకు ఎకరాకు 39 లక్షల రూపాయలుగా ప్రభుత్వ ప్రకటన

**చింతలపాలెం /మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రోజున ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ బాధితులతో ఆర్డిఓ శ్రీనివాసుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో బాధిత రైతులు యొక్క సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని దీనికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని ముక్త్యాల బ్రాంచ్ పైప్లైన్ నష్టపరిహార విషయంలో మేళ్లచెరువు మండల రైతులకు ప్రభుత్వం ఎక్కువగా చెల్లిస్తుందని దీనికి కారణం రైతులు యొక్క భూమి ప్రభుత్వ వాల్యుయేషన్ ప్రకారం 13 లక్షలు రూపాయలు ఉన్నదని దీనికి ప్రభుత్వం తరపున మూడు రెట్లు కలిపి ఒక్కో ఎకరానికి 39 లక్షల నిర్ధారించటం జరిగిందని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా పైప్ లైన్ మార్గమధ్యంలో బోర్లు కానీ ,చెట్లు కానీ ఏమైనా ఉన్నట్లయితే వాటికి రెండింతలుగా ప్రభుత్వం చెల్లిస్తుందని వాటిపై ప్రత్యేక అధికారులు నిర్ధారణ చేసిన తర్వాత నష్టపరిహారం ఇవ్వటం జరుగుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేయడం జరిగింది. పైప్లైన్ విషయంలో భూ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే ఎవరైతే నిజంగా నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అలాంటి విషయాలు తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. ఎకరాకు 39 లక్షల రూపాయలతో పాటు జనవరి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ వడ్డీతో సహా రైతులకు నష్టపరిహారం అందిస్తుందని సుమారుగా ఇంచుమించు ఎకరాకు 40లక్షల రూపాయలు రైతుకు అందుతుందని తెలియజేయడం జరిగింది.

## ఇళ్ల స్థలాల మీదుగా పైప్ లైన్ వెళ్తున్న రైతుల ఆవేదన...

మేళ్లచెరువు మండల కేంద్రంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ విషయంలో కొంతమంది రైతులు ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల గుండా వెళ్లిపోవడంతో రైతులు తమ భూములు విలువైనయని ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం సరిపోదని వాటి విలువ సుమారు కోట్లల్లో ఉంటుందని కానీ ప్రభుత్వం లక్షల రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని కాబట్టి ప్రభుత్వం దయచేసి తమ యొక్క బాధను అర్థం చేసుకొని న్యాయం చేస్తున్నారని ఆర్డిఓ గారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు, చింతలపాలెం , సింగారం బాధిత రైతులు పాల్గొనడం జరిగింది.

# స్కౌట్ లో పనిచేయుటకు నిరుద్యోగులకు శుభవార్త

### భద్రాద్రి జిల్లా ఎస్ జీ ఓ కమిషనర్

### గద్దల రమేష్ కీలక ప్రకటన

**పాల్వంచ, అక్షిత ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్నటువంటి పాఠశాలలో పనిచేయుటకు ది స్కౌట్ / గైడ్స్ ఆర్గనైజేషన్లో స్కౌట్ మాస్టర్స్ కావాలని, భద్రాద్రి జిల్లా స్కౌట్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ గద్దల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 6న ఉదయం ఆదివారం 10 గంటలకు పాల్వంచలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన ఇందిరా మహిళా శక్తి హోటల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఈ దరఖాస్తు ఇచ్చే వారి వయసు 18-30 ఏళ్ల మధ్య వయసు ఉండి స్త్రీ-పురుషులు కావాలని కోరినారు ఈ మేరకై గద్దల రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 23 మండల లో మీ దగ్గర మండల పరిధిలోని పాఠశాల లో పనిచేయుటకు స్కౌట్ మాస్టర్స్ కావాలని, జీతం 18,000 విద్యార్హత, ఏదైనా డిగ్రీ పాస్ అయ్యి ఉండాలని తెలిపారు.



# పాశమైలారంలో లెక్క తేలన మృతుల సంఖ్య

## జాడ తెలియని మరో 9మంది కార్మికులు

## ఆందోళనలో కుటుంబ సభ్యులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో పేలుడు జరిగి 5 రోజులు గడుస్తున్నా మృతుల సంఖ్యపై సందిగ్ధత వీడటం లేదు. శిథిలాల తొలగింపు పూర్తికావొస్తున్నా.. గల్లంతైన వారి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కార్మిక కుటుంబాల్లో రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ దుర్ఘటనలో మొత్తం 40 మంది ప్రాణాలు కోల్పోగా.. 9 మంది ఆచూకీ గల్లంతైనట్టు-గా యాజమాన్యం ప్రకటించింది. దుర్ఘటన జరిగిన ప్రాంతంలో శిథిలాల ఏరివేత దాదాపుగా పూర్తికావచ్చింది. అణువణువూ జల్లెడ పట్టినప్పటికీ 9 మంది కార్మికుల జాడలు ఇంకా తెలియడంలేదు. ప్రమాదంలో గల్లంతైన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని తెలంగాణ రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ- గుర్తించినట్లు- సమాచారం. దీంతో బాధిత కుటు-ంబాల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. ఈ క్రమంలోనే ఐలా భవనంలో బాధిత కుటుంబాలతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మా పరిస్థితి ఏంటని.. తమవారిపై ఆశలు వదులు కోవాల్సిందే నా అంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆయనను నిలదీశారు. చాలామంది కాలిపోయినట్టు-గా గుర్తించాం. కచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ సీఎస్ హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం బాధితుల కుటు-ంబీకులు కొందరు జిల్లా కలెక్టర్ కాళ్లపై పడి తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు. గల్లంతైన కార్మికుల మృతదేహాల ఆచూకీ తెలియకపోవడంతో ప్రమాదంలో వారు పూర్తిగా దగ్ధమైనట్లు- సమాచారం. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టు కార్మికుల గురించి యాజమాన్యమూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. దీంతో మృతదేహాలు లభ్యం కాకపోతే బాధిత కుటు-ంబాలకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేనట్టేనని తెలుస్తోంది. ఈ విషయమై సీఎస్ క్లారిటీ- ఇవ్వకపోవడమే కారణంగా భావిస్తున్నారు. అంతేగాక, ఇప్పటివరకూ ప్రభుత్వం గల్లంతైన కార్మికుల విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## లక్కీ డ్రా... ఘరానా మోసం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం, 5 జులై 2025 | పేజీలు : 8


# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం జిల్లాలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.




వార్త 2లో



## దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి

వార్త 8లో



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

వార్త 8లో

## కాలేజీ అనుబంధ హాస్టల్లో డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

డ్రగ్స్ నియంత్రణలో భాగంగా వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు డ్రగ్ కంట్రోల్ విభాగం పోలీసులు శుక్రవారం కిట్స్, ఎస్. ఆర్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టల్స్‌లో పోలీస్ శునకాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు హాస్టల్స్ బస చేసిన విద్యార్థులను బ్యాగ్‌లను తనిఖీ చేయడంతో పాటు వారి వ్యక్తిగత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో సీఐ సతీష్, ఆర్ఐ శివ కేశవులు, ఆర్ఎస్ఐలు పూర్ణ ఉన్నారు.



## మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళులు .. ఆర్యవైశ్య మహాసభ

**మిర్యాలగూడ, జూలై 4 అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక నిపుణుడు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్, మహనీయుడు కీశే. కోణజేటి రోశయ్య పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో కోణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, యువజన అధ్యక్షులు గుండా నాగరాజు, జిల్లా కోశాధికారి జయిని రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగయ్య, ఆయిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.







## నిస్వార్థ నాయకుడు - నిరంతర ప్రజా సేవకుడు ఎర్రబెల్లి

వార్త 8లో

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శు క్రవారం జిల్లాలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశా లలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, బాలుర ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన




మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు .ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా గుండ్లపల్లి( డిండి) మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల వివరాలు కనుకున్నారు .ఆ తర్వాత చందంపేట గిరిజన బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి అక్కడ కూడా వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత దేవరకొండలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల గురుకుల ప్రతిభా పాఠశాల/కళాశాల, గిరిజన బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల, కొండభీమనపల్లి వద్ద ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల/ కళాశాల, అలాగే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, అవసరమైన మౌలికవసతులను పరిశీలించారు. ఆ తర్వాత కొండమల్లేపల్లిలో సైతం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో, తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ,మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో మాలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలల్లో, బిసి గర్ల్స్ హాస్టల్, జీవీ గూడెంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. కాగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డేస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు,తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ లు కావాలని, అదనంగా టాయిలెట్ బ్లాకులు కావాలని, డార్మెటరీ కావాలని ,కాంపౌండ్ వాల్, బాత్రూంలు, సోలార్ ఫెన్సింగ్, డ్యూయల్ డెస్కులు, రెసిడెన్షియల్ బ్లాక్లులు, మంచాలు కావాలని జిల్లా కలెక్టర్ తో ఆయా కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా పాఠశాలల/ కళాశాలల ప్రిన్సిపల్స్ తో పాటు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, సంబంధిత సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్లు ,తదితరులు ఉన్నారు.

# మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు





**అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ రోశయ్య జయంతి వేడుకలను డిండి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో,అలాగే మండల పరిషత్ కార్యాలయంలో రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఎంపీడీవో వెంకన్న, గ్రామ కార్యదర్శి జంగయ్య, సీనియర్ అసిస్టెంట్ శివానందం, శివాజీ, సురేష్, వెంకట్, నరేందర్, దిలీప్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాకి గురవుతున్న స్మశానవాటిక స్థలం..

**తహసీల్దార్ కి పిర్యాదు చేసిన గంగారం వాసులు..**



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. చందానగర్ లో కబ్జా గురవుతున్న స్మశాన వాటిక స్థలాన్ని రక్షించాలని కోరుతూ గంగారం వాసులు శుక్రవారం తహసిల్దార్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. చందానగర్ ప్రధాన రహదారి పక్కనే సర్వేనెంబర్13లో దళితుల కోసం ప్రత్యేకంగా కంది వారి స్మశాన వాటిక ఏర్పాటు చేశారు. ఈ స్థలం చందానగర్ సర్కిల్ కార్యాలయానికి అత్యంత చేరువులో ఉంది. కానీ కబ్జాదారులు స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ వ్యవహారం అంతా జిహెచ్ఎంసి కార్యాలయనికి కూత వేటు దూరంలోనే జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు గంగారం బస్తి నాయకులు కంది పెంటయ్య చెప్పారు. రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే స్థలాన్ని రక్షించి తమకు స్వాధీనం చేయాలని కోరారు. అధికారులు స్పందించికబ్జా దారులపై చర్యలు తీసుకోకపోతే స్మశాన వాటిక పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన యాట వెంకటేశం అనారోగ్యంతో సిద్ధిపేట లోహిత్ సాయి హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్న... విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి... అతని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి, వైద్య ఖర్చులకు గాను 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు సామజిక వేత్త కోడూరు శివకుమార్ గౌడ్. మెరుగైన చికిత్స కోసం ఎలాంటి సాయం అయినా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించినందుకుగాను శివకుమార్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అతనితో పాటు తేలు శ్రీనివాస్ ఉన్నారు.



# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని, శుక్రవారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, మరియు పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్,రాజు,రాకేష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు గొప్ప వరం.. ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన శ్రీ మహమ్మద్ అబ్దుల్ జాఫర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఎ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన



నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఎ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పి.ఎ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్ ,హరి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా, శుక్రవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కొమ్ము రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ తో కలిసి మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము రవి మాట్లాడుతూ ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ వీణ, నాయకులు రంగు తిరుపతి గౌడ్, జి వెంకటేష్, జంగిటి వేణు, సుర సంపత్, రణం శ్రీకాంత్, ఉడుత బాలరాజ్, రాములు, వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి హైమత్, తోర్ల రాజేశ్వరి, కూస సుజాత మరియు జిపి సిబ్బంది కొండూరి శ్రీను, ఉడుత పరిశరాములు, ఇండ్ల లబ్దిదారులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బైరినవీన్ గౌడ్ ..

## డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ వారికి ఆర్థిక సహాయం..

ఉప్పల్ అక్షిత ప్రతినిధి..

కాప్రా డివిజన్ పరిధి లో ని సాయి రామ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ నందు నివాసం ఉన్న ప్రజలు ఎంతో కాలం నుండి తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు , ఈ సమస్యను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ కి వివరించగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులు తో మాట్లాడి నప్పటి కి సమస్య పూర్తి స్థాయి లో పరిష్కారం కానందున బైరి నవీన్ గౌడ్ తాను సొంతంగా 50,000 ల నగదు తో పూర్తి స్థాయి లో పనులు ను ప్రారంభించారు. ఈ పనులు పూర్తి కావడం వలన సాయిరాం నగర్




డబల్ బెడ్ రూమ్ వాసుల కు ఎంతో కాలం నుండి వేదిస్తున్న నీటి కొరత పూర్తి గా తీరుతుంది అని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వంతో సొంత నగదు తో తమ నీటి కొరతను తీర్చిన బైరి నవీన్ గౌడ్ కి డబల్ బెడ్ రూమ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

రాయపర్తి అక్షిత ప్రతినిది

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జనం మెచ్చిన నాయకుడు పేదల పెన్నిధి గరీబోళ్లకు



అండ దండై నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు కష్టం వచ్చిందంటే ఎల్లవేళలా అండగా ఉండే జన నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణి చేసి, రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి దయాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహా నాయక్, మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్) పచ్చళ్ల తయారీ స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి పి స్వాతి శ్రీశిక సిహెచ్ లోకేష్ శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పివిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీపి రెడ్డి ఘీ స్వీట్ షాప్ ఐస్ క్రీమ్ యూనిట్ పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం రిఫ్రిజిరేటర్ కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్ సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు షాజీరా నూడిల్స్ ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పివిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు వ్యక్తిగత పరిశుభ్రత





పాటించకపోవడం తయారీ కేంద్రంలో తగిన లైటింగ్ వెంటిలేషన్ లేకపోవడం ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం ఆహార పదార్థాలు ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్ మినపప్పు రాక్ సాల్ట్ బెల్లం నూనె నెయ్యి మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు.ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించిన ందుకు నోటీసులు జారీ చేశారు.వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు చాక్లెట్లు నిల్వ ఉంచడం తయారీ ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.

# ప్రాజెక్ట్ ల ద్వారా ఎస్సి, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాలకు ఒనగూరె మేలు లేదు..

## లక్షల ఎకరాలు అగ్రవర్ణ, వ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి.. డాక్టర్ పబ్బతి శ్రీ కృష్ణ..

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..



దక్షిణాది. దేశంలోని, అగ్రవర్ణ కులాల చేతుల్లో లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, ఎస్సి, ఎస్టీ, బి సి సామాజిక వర్గాల చేతుల్లో తినడానికి వ్యవసాయం తప్పా, ప్రభుత్వాలు కడుతున్న ప్రాజెక్టుల వల్ల కింది కులాలకు ఒనగూరె మేలు ఏమిలేదని, మాల మహానాడు, జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. గురువారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వివిధ ప్రాజెక్టు ల కింద ఎన్ని లక్షలఎకరాల భూమి ప్రభుత్వం ఆదినంలోఉంది. ఎన్ని వేల ఎకరాలు సాగుఅవుతున్నాయో,లెక్కలు తీయాలని, అవి ఏ ఏ కులాల ఆదినంలో ఎన్ని ఎకరాలు ఉన్నాయనే సర్వే ద్వారా, ప్రభుత్వం ప్రజలకు తెలపాలని, పబ్బతి డిమాండ్ చేసారు. ప్రభుత్వాలు నిర్మిస్తున్న నీటి ప్రాజెక్ట్ ల ద్వారా అగ్రకుల, రాజకీయ, ప్రైవేట్, కార్పొరేటశక్తులకే లబ్ది చేకూరుతుందన్నారు.కింది కులాలకు అంతర్ జాతీయ స్థాయిలో, విద్యా, వైద్యం,అందాలని,తమ సామాజిక వర్గాలకు భూమి,రాజకీయ అధికారంలో వాటా లభించాలని, దానికోసం ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లు ఉద్యమించాలన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నాం

**–దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్**

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భూస్వామ్య జమీందారు పెత్తందారు వర్గాల నుండి నాటి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరి నిర్మూలన విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఖమ్మంజిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో జరిగిన దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలంగాణ ను ఎందరో మహానుభావులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మనకు వచ్చిందని దానిలో ప్రధానంగా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్ఫూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు



జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కనకబండి విజయలక్ష్మి మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు చింతల పెద్ద వెంకయ్య భుక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు శీలం పుల్లయ్య అల్లిక బక్కయ్య అరవ గంగయ్య మేకల మల్లికార్జునరావు బి ఎన్ దేవరాజు మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీణ్ యాదవ్ వీరెల్లి శ్రీనివాస్ ఉమా లక్ష్మి లక్ష్మణ్ మేకల సాయి భూక్య హరిదాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అందని పండులా మారిన, ఇందిరమ్మ ఇండ్లు

## ఎన్ని ప్రభుత్వాలు మారిన పాలన మారకపోయే స్వాతంత్రం వచ్చి 75 76 సంవత్సరాలు అవుతున్న నిరుపేదలు నిరుపేదలాగే బ్రతుకుతున్నారు పాలకులకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారా మిగతా సందర్భాలలో గుర్తుకు రారా

డిండి, అక్షిత ప్రతినిధి :



అందని పండులా మారిన ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలన మారకపోయే స్వాతంత్రం వచ్చి 75 76 సంవత్సరాలు అవుతున్న ఇంకా నిరుపేదలాగే బ్రతుకుతున్నారు ప్రభుత్వాలు మారిన పాలన మారకపోయే అని విమర్శలు వెలువెత్తుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి కొన్ని నిరుపేద కుటుంబాలకు అందని పండు లాగే మారాయి ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బ్రతుకులు ఇంకా మారడం లేదని బహిరంగంగానే విమర్శలు వెలువెత్తుతున్నారు డిండి మండల కేంద్రంలోని డిఎన్టి కాలనీకి సమీపన ఉన్నటువంటి బెడ బుడగ జంగాల కాలనీలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు అలాగే కాలనీలో సిసి రోడ్లు లేవు డ్రైనేజీలు లేవు మంచినీటి సౌకర్యం లేదు చిన్నపాటి వర్షం వచ్చిన ఇంట్లోకె నీళ్లు వస్తున్నాయని వాపోతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉండడంతో డెంగి మలేరియా వ్యాధులతో బాధపడుతూ నిత్యం హాస్పిటల్ చుట్టూ తిరగాల్సి వస్తుంది పొట్టకూటి కోసం పొద్దున్నే వెళ్లి, తిరిగోచ్చే సమయానికి రాత్రి కావడంతో,సరైన సమయానికి కరెంటు సౌకర్యం లేకపోవడం దోమలతో నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రేకార్డుతే గాని డొక్కారని మా బ్రతుకుల్లో వెలుగులు నింపాలని అధికారులను వేడుకున్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ఇకనైనా అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కాలనీ సమస్యలు పరిష్కరించి నిరుపేదలైనటువంటి మమ్మల్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వేడుకున్నారు.అనంతరం బెడ బుడగ జంగాల కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు నీటి వసతి కల్పించి కరెంటు సౌకర్యం కలిగించాలని అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామపంచాయతీ ముందు నిరసన తెలిపి వినతిపత్రం ఇచ్చారు.



# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:

ప్రజలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి...ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని... నర్మెట్ట సీఐ అబ్బయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో స్థానిక ఎస్సై ఎండి హమీద్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో కరెంటు విషయంలో జాగ్రత్త పాటించాలని... తగు సూచనలు గ్రామపంచాయతీ సిబ్బంది ఇవ్వాలని... దొంగతనాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలు దాతల సహాయంతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిస్తాం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సిపిఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని కొమురవెల్లి మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తేలు ఇస్తారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో జూలై 4 అతి ముఖ్యమైన రోజు వీర తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజు. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడైన రోజు అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్పూర్తి నేటికీ రగులుతానే ఉంది. 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 30 లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని. అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులు తెలంగాణ పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వారసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మికులకు రైతులకు ఒరిగిందేమీ లేదని ప్రజలకు మేలు చేయకపోగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజలను కార్మికులను గంపగుత్తాగా బానిసలుగా చేసే కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు చౌకగా అమ్ముతున్నాడని. విద్యా వైద్యం ఉద్యోగం ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని నాటి ఎమర్జెన్సీ కి మించి నిర్బంధ ఖండా కొనసాగిస్తున్నాడని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, తాడూరు మల్లేశం, దాసరి చక్రపాణి, తడకపెల్లి శ్రీనివాస్, నీల బిక్షపతి, బాలరాజు, బాలస్వామి, కర్రోల ఎల్లయ్య, రాజు, ప్రశాంత్ బాబు, సున్నం యాదగిరి, సార్ల యాదయ్య, ఆరుట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన కన్నెకంటి వెంకటేశ్వరా చారి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావుని హైదరాబాదులో వారి స్వగృహం యందు బిజెపి సినియర్ నాయకులు మాజీ ఎంపీటీసి వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో భాజపా నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా కన్నెకంటి వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రజ సమస్యల పై నిరంతరం కృషి చేయాలని నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కటుకూరి బిక్షపతి కొమ్ము యాదయ్య నకీరకంటి సుదర్శన్ కోనూరు సుధాకర్ గుండాల అంజయ్య రాజన్నగారి రమేష్ డోగిపర్తి భాస్కర్ కోడారి వెంకటేష్ యాదవ్ గుంటోజు కృష్ణమాచారి తాటిపాముల లింగస్వామి ఏలూరు రవి సూర్వి హరిబాబు యాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**డిండి, అక్షిత ప్రతినిధి :**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని శుక్రవారం చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులను పోలీస్ లు అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అని బిఆర్ఎస్వి డిండి మండల అధ్యక్షులు గుర్రం సురేష్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నటువంటి ప్రభుత్వానికి నిరుద్యోగులంతా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిండో తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధపాలన కొనసాగిస్తున్నాడు అని ఆయన తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుర్రం సురేష్, బుషిపాక సాయి తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి 25000 వేలు ఆర్థిక సహాయం అందజేత

## చుక్క రమేష్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి బిజెపి నాయకులు.

**ములుగు అక్షిత బ్యూరో,**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ కుటుంబాన్ని శుక్రవారం బిజెపి నాయకులు పరామర్శించి మనోధైర్యం నింపి వారికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ దుష్ట చర్య వల్లనే ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రమేష్ నాది నిరుపేద కుటుంబమని, నాలాంటి అర్హులకు ఇవ్వకుండా డబ్బులు తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడమేందని సోషల్ మీడియాలో హెచ్చరించిన పాపానికి అక్రమ కేసు పెట్టడం వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి మరణానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు, లింగంపల్లి శ్రీనివాస్, ఎర్రంగారి వీరన్ కుమార్, మంగపేట మండలం నుండి పాల్గొన్నారు.



# బి ఎల్ ఓ లు ఓటర్ జాబితా నిష్పక్షపాతంగా పరిశీలించాలి....

## విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి.....

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

బి ఎల్ ఓ లు ఓటర్ జాబితా నిష్పక్షపాతంగా పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం అడ్డగూడూర్ మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ లో నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ లకు అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలని, ఇటీవల మరణించిన వారి వివరాలను సుమోటోగా తీసుకొని తొలగించాలని అలాగే ఇప్పటికే ఓటర్ జాబితాలో పేరు ఉన్న వారి పేర్లు, చిరునామా, ఫోటో, జెండర్ మార్పు లాంటివి ఏమైనా ఉంటే వెంటనే సరిచేయాలనీ సూచించారు.తదుపరి బి ఎల్ ఓ లకి ఓటర్ జాబితా పరిశీలిన, దిద్దుబాట్లు, నూతన ఓటర్ నమోదు లాంటి వాటికీ సంబందించిన విధివిధానాలపై అధికారులు అవగాహన కల్పించారు.విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శుక్రవారం తిరుమలగిరి పట్టణం లోని మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులకి మధ్యాహ్న భోజనం లో భాగంగా వండిన అన్నం నాణ్యత, అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు పరిశీలించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ హరి ప్రసాద్, ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ చదువుపై దృష్ట ఉండాలి

## -అపరిచితుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## -సోషల్ మీడియాకు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

## - రాయపోల్ ఏఎస్ఐ దేవయ్

**దుబ్బాక అక్షిత ప్రతిని:**

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత బాగుంటుందని. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై




శ్రద్ధ వహించాలనిసామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్ర రెడ్డి, అనాజీపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల కుమారి ఉపాధ్యాయులు హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ కానిస్టేబుల్ స్వామి ,ప్రశాంత్ , ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.




# తిరుమలగిరి చేనేత సహకార సంఘం తరపున కృతజ్ఞతలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ లోని చేనేత ఆధారిత వృత్తి దారులకు లక్ష రూపాయల లోపు చేనేత ఋణ మాఫీ చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మందల సామేల్ , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళి కి తిరుమలగిరి మండల చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యం లో చేనేత సహకార సంఘము నందు కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు.పద్మశాలి పులి బిడ్డ, యువకిషోరం ఉత్సాహవంతుడు, ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి నేనున్నా అని ఆదుకొనే నాయకుడు మంత్రి తుమ్మలకు ముఖ్య అనుచరుడు,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మన జాతి కోసం మన పద్మశాలి సమాజం కోసం చేనేత కార్మికుల కోసం కొట్లాడి 33 కోట్ల రూపాయలను ఇప్పించినందుకు పద్మశాలి,చేనేత సమాజం తరపున అభినందనలు ధన్యవాదములు తెలియజేశారు.అదేవిధముగా మాలిపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వంగరి సత్యనారాయణ ఇటీవల అకాల మరణం చెందటం తో వారి కుటుంబాన్ని ఆదుకోవటం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన నేతన్న భీమా పథకం వచ్చుట కొరకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ,కమర్తపు మురళీ గారికి బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.భీమా పథకం అనుమతి మంజూరి పత్రం నాయకుల సమక్షంలో నామినికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు మండల పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ అందరూ ఐక్యతతో ఉండి ప్రభుత్వం కల్పించిన పథకాలు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా రానున్న స్థానిక ఎన్నికలలో పెద్ద ఎత్తున పద్మశాలియులు పోటీ చేసి విజయం సాధించే విధముగా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో బి సి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి,చేనేత సంఘం నాయకులు వంగరి బ్రహ్మం.పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చింతకింది మురళీ,మాలిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దూరి శంకరయ్య,జిల్లా,మండల, గ్రామ నాయకులు చింతకింది సోమనారాయణ,మద్దూరి రాములు,ఎలె అంజయ్య గజ్జెల ఉపేందర్,మూడ వెంకన్న, వంగరి సూర్యనారాయణ, వంగరి ఉపేందర్, వంగరి సోమయ్య,వంగరి సోమకృష్ణ,వీరబత్తిని మల్లయ్య, మెతుకు ఉపేందర్,అక్కల ఉప్పలయ్య, వంగరి రమేష్,మద్దూరి ఉమేష్, ఏనగందుల రవి,మంచే అంబాదాస్, వెంగలి పాండయ్య, వీరబత్తిని మురళీ,అమృతం రాజు, వంగరి రాములు, దుస్స సత్యనారాయణ, వెంగలి మదు,మద్దూరి గోవర్దన్, వంగరి కిషన్,కొక్కుల సోమనర్సయ్య, కోట రాములు,కోట సిద్ది రాములు, వంగరి కోటయ్య,పొట్టబత్తుల శంబయ్య, మూడ నాగరాజు,మిర్యాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి

## మాజీ ఎంపీ నామ సంతాపం





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు.ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

### పలువురు నివాళి

బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ కూసుమంచి మండల నాయకులు మాళ్లీడి వెంకన్న నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు సంజీవ రెడ్డి నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు స్థానిక నాయకులు నారపాటి రమేష్ అట్లూరి వీరబాబు వెంపటి ఉపేందర్ గనపారపు శ్రీను గోనె నాగిరెడ్డి పల్లెబోయిన వెంకటేశ్వర్లు దాట్ల ప్రసాద్ మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించుకుందాం

-మాదాసు వెంకన్న మాదిగ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మాదిగల పండుగల జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాదిగ పిలుపునిచ్చారు. నేలకొండపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి మాదిగ పల్లెల్లో నూతన గ్రామ కమిటీల నిర్మాణంతో పాటు జెండా దిమ్మె లు లేని గ్రామాలలో నూతన జెండా దిమ్మె లను నిర్మించుకొని ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందాం. నేలకొండపల్లి మండలం లో ఉన్న ప్రతి మాదిగ కాలనీలో ఎంఆర్పిఎస్ జండా ఆవిష్కరణ చేసి పండగల నిర్వహించుకోవాలని 30 ఏళ్ళ అలుపెరగని పోరాటంతో వర్గీకరణ సాధించి పెట్టిన పద్మశ్రీ మంద కృష్ణ మాది పుట్టినరోజు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ప్రతి సంవత్సరం జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం వర్గీకరణ జరగాలనే ఆశయంతో నిర్వహించుకున్నాం ఈనెల జులై 7న నిర్వహించుకునే ఆవిర్భావ దినోత్సవం వర్గీకరణ సాధించుకున్న ఆనందంతో విజయోత్సవ పండుగల జరుపుకోవాలని మాదాసు వెంకన్న తెలియజేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

సివిల్ సప్లై డైరెక్టర్ ముజా మీల్ ఖాన్





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ముజ మిల్ ఖాన్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జులై 14 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా తిరుమలగిరి మండల తాహసిల్దార్ కార్యాలయం పక్కన జరుగుతున్న సభ స్థలి ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను డైరెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ బి రాంబాబు తో కలిసి పరిశీలించారు. వాన కాలం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు ఉండాలని ఉండాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు, వాహనాలు వచ్చే రహదారులను నీటి నిల్వలు లేకుండా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో రెండు చోట్ల హెలిపాడ్ ఏర్పాట్ల కోరకు స్థల పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశించారు. వాహనాలు నిలుపు స్థలం పరిశీలించారు. పర్యటన సందర్భంగా లేఅవుట్ మ్యాప్ ను పరిశీలించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, తాహసిల్దార్ హరిప్రసాద్, డి ఎం సివిల్ సప్లై ప్రసాద్ , ఏ సి ఎస్ ఓ శ్రీనివాసరెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సతీమణి ముత్యాలమ్మ ఆకస్మిక మరణం

నివాళులర్పించిన రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు యొక్క సతీమణి కొండిగారి ముత్యాలమ్మ గురువారం అర్ధ రాత్రి గుండె పోటుతో కన్నుమూశారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు జెర్కొని రాజు, మడుపు శివసాయి, మాజీ కౌన్సిలర్లు శంఖర్ నాయక్, ఆకుల సురేష్, కొంద్రు ప్రవీణ్, వరికుప్పల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచతమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. పేదవాడికి ఉపాధి కోసం భూమి ఇవ్వాలని, దున్నేవాడికి భూమి ఇవ్వాలని అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఆయన చూపిన ఉద్యమం మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రేమిడాల పరుశు రాములు, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, రామకృష్ణ రవినాయక్, వాడపల్లి రమేష్, గుణగంటి రామచంద్ర, చారి, భాషా పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తదితర డిమాండ్స్ తో డివైఎఫ్ఐ, నిరుద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లనీయకుండా నిన్న అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో వినోద్ నాయక్, పాతని శ్రీను, బాబూనాయక్, ఆశీర్వాదం, నాగేశ్వర్రావు లను అక్రమంగా అరెస్ట్ చేశారు. డివైఎఫ్ఐ నాయకులను, కార్యకర్తల ఇళ్లకు వెళ్ళి అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ తీవ్రంగా ఖండించాడు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి, అన్ని ఉద్యోగాల ఖాళీల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ లను విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి నెలకు రూ. 4000 వేలు ఇవ్వాలి,రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలనీ కోరారు.

# నిస్వార్ధ నాయకుడు - నిరంతర ప్రజా సేవకుడు ఎర్రబెల్లి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**


నిరంతర ప్రజా సేవకుడు నిస్వార్ధ నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు గూబ అశోక్ అన్నారు. శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, ప్రయాణికులకు బిర్యానీ ప్యాకెట్స్, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నిస్వార్ధ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం ఎర్రబెల్లి దయాకర్ రావు అని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను ఆదుకోవడం ఎర్రబెల్లి నైజం అని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా... ఘరానా మోసం

## ముగ్గురు అరెస్ట్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

లక్కీ డ్రాలో ఆకర్షణీయ బహుమతులు ఆశ చూపి మోసం చేసిన ఘరానా మోసగాళ్లు ముగ్గురిని అరెస్టు చేసినట్టు నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్కే ఎంటర్ప్రైసెస్ పేరుతో మల్టీ లెవల్ సంస్థను పరిసర ప్రాంతాల సుమారు 2, 143 మంది అమాయక ప్రజలను సభ్యులుగా మిర్యాలగూడకు చెందిన కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వరరావు, బచ్చలకూరు శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు చేర్పించుకున్నాతన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్కే ఎంటర్ ప్రైజెస్ పేరిట కార్యాలయం తెరిచారు, నెలకు 1,000 రూపాయల చొప్పున చెల్లిస్తే 15 నెలల పాటు డ్రాలో 10 మందికి అదృష్టం బాగుంటే లక్కీ డ్రాలో విలువైన కార్లు, బైక్లు, బంగారు నగలు ఇచ్చి 15 నెలల తర్వాత డ్రాలో బహుమతి రాకున్నా చెల్లించిన మొత్తం ఇస్తామని నమ్మించి వారి నుండి సుమారురూ. 1,85,79,000ల సేకరించి అందులో రూ. 50 లక్షల మేర బహుమతులు ఇచ్చాడన్నారు. 15నెలల కాలపరిమితి బహుమతులు రాని వారు ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో బాధితులు ఒన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారనీ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. శుక్రవారం సాయంత్రం 4:45 గంటలకు ఈదులగూడ చౌరస్తా వద్ద రమేష్, కోటేశ్వరరావు, బచ్చలకురి శ్రీనివాస్ ను ఆయనంట్లో పట్టుకుని వారి నుండి సుమారు రూ.



70లక్షల విలువైన నగదు రూ. 6. 55లక్షలు, 2 ఓపెన్ ప్లాట్ల దస్త్రాలు, ముదిమాణిక్యంలో ఫంక్షన్ హాలు లీజుకు తీసుకున్న పాత్రలు, ఫర్నిచర్, 2 బైకులు, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, లాప్ టాప్, కంప్యూటర్, బ్రోచర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. లక్కీ డ్రా స్కీంలలో మాయపు మాటలకు చేరి నష్టపోవద్దని ఎస్పీ అన్నారు. ఇలాంటి మోసాల గురించి తమకు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించినందుకు డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్ సిహెచ్. మోతిరామ్, ఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ ఎం. శ్రీను, జి. నరసింహా, ఎం. సైదులు, బి. వీరబాబు, ఎస్కే. తమీజుద్దీన్, ఆర్. సైదులు, బి. ప్రసాద్ లను అభినందించారు.

# ది ట్రస్టెడ్ పావ్స్ షాప్ ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ ప్రభుపాద టౌన్ షిప్ లో నూతనంగా ది ట్రస్టెడ్ పావ్స్ షాప్ శుక్రవారం రోజున ప్రారంభించారు. షాప్ యాజమాన్యం శ్రీనివాస్, హరీష్ లు మాట్లాడుతూ... మా షాప్ లో పెట్ లకి సంబంధించిన ప్రొడక్ట్స్ అన్ని లభిస్తాయి. 1. పెట్ ప్రొడక్ట్స్ 2. పెట్ బోర్డింగ్ 3. పెట్ క్లినిక్ 4. పెట్ గ్రోమింగ్ ఇలా చాలా ప్రొడక్ట్స్ మా దగ్గర లభిస్తాయి. ప్రభుపాద టౌన్ షిప్ లో పెట్ సంబంధించిన షాపులు లేవు కాబట్టి మేము ఏరియాలో షాప్ ఓపెన్ చేసాము. పెట్ లకి సంబంధించిన ప్రొడక్ట్స్ నాణ్యమైనవి తెచ్చి పెడతాము. మీరు ఈ ప్రొడక్ట్స్ వినియోగించుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రఘు, అనీల్, సురేష్, సందీప్, శివానంద్ రెడ్డి, కార్తీక్, ఏశ్వంత్, హరీష్, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# నీటి ప్రవాహం పెరుగుతుంది

## ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్.

**ములుగు అక్షిత బ్యూరో,**

ఏటూరు నాగారం ఏజెన్సీ ఏరియాలో నీటి ప్రవాహం పెరుగుతోందని గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ హెచ్చరించారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం , మంగపేట మండలంలోని పొదు మూరు కరకట్టను, గోదావరి వరద ప్రవాహాన్ని, తీర ప్రాంతాలనుజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సకాలంలో నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తినప్పుడు తగిన చర్యలు తీసుకోవడానికి గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లాస్థాయి అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసిల్దార్, సిబ్బందికి సూచించారు. అలాగే, గోదావరి తీర ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలుఅప్రమత్తంగా, ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ పాల్గొన్నారు.

